క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో కనికరయుత కార్యముల పండగ



వేమూరు: దేవుని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. వేమూరు మండల కేంద్రంలోని కనికరయుత కార్యముల పండగ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్ర లూథరన్ సంఘం సెక్రటరీ చిన్న కిషోర్, దున్నా మేరీసు బాబు, బిషప్ కె.పరదేశిబాబు, ఈస్ట్ సినడ్ ప్రసిడెంట్ కె.రత్న మోహన్ పాల్గొన్నారు.

వేమూరు: కనికరయుత కార్యముల పండగ ద్వారా కుష్ఠు రోగులకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతందని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కై తేపల్లి షాలేం రాజు అన్నారు. వేమూరు మండల కేంద్రంలో కనికరయుత సభలు రెండు రోజు కొనసాగాయిరు. పాస్టర్లు ఆయన సన్మానం చేశారు.

పూరిల్లు దగ్ధం



కొల్లూరు: అగ్ని ప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధమైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కొల్లూరు లాక్‌సెంటర్ సత్రం ప్రాంతంలో లక్ష్మికి చెందిన గృహంలో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. గృహంలో ఎవ్వరూ లేకపోవడంతో మంటలు ఇల్లు మొత్తం వ్యాపించే వరకు ఎవ్వరూ గమనించకపోవడంతో గృహం పూర్తిగా దగ్ధమైంది. ఇంటి నుంచి వస్తున్న మంటలను గమనించిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ప్రమాదం కారణంగా గృహంలోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. బాధిత కుటుంబం నిరాశ్రయులుగా మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించి ఉండవచ్చునని బాధితులు వాపోతున్నారు.


పెదపులివర్రులో ఘనంగా అయ్యప్ప పడి పూజ

పెదపులివర్రు(భట్టిప్రోలు): శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. వరికూటివారిపాలెంకు చెందిన యడ్ల నాగమల్లేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

నేడు ఐలవరం-2లో పల్లెకు పోదాం కార్యక్రమం

భట్టిప్రోలు: మండలం ఐలవరం-2 సచివాలయంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరావు బుధవారం తెలిపారు. అలాగే జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం కూడా జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరుపీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, ఎంపీటీసీ సభ్యులు మురుగుడు శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు.

26న గుంటూరులో రజక ఆత్మ గౌరవ మహా సభ



భట్టిప్రోలు: రజక ఆత్మ గౌరవ మహా సభ ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు ఐక్య వేదిక నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పి.రాజేష్ తెలిపారు. మండలం వెల్లటూరులో మహా సభకు సంబంధించిన గోడ పత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న చిట్యాల ఐలమ్మ ప్రాంగణంలో మహా సభను రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. రజక సంఘ నాయకులు పాతపాటి అంజిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ నాయకులు పెదలంక సుబ్బారావు, కొండేటి అంకమరావు, మునిపల్లి వెంకటేశ్వరరావు, గోల్కొండ శ్రీనివాసరావు, ధూళిపూడి సాంబశివరావు, పగడాల శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా కార్తికమాస పూజలు

భట్టిప్రోలు: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని పెదపులివర్రులో కొలువైన రాజరాజ నరేంద్రస్వామికి బుధవారం ప్రాతఃకాలంలో అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఏకాదశ రుద్రాభిషేకం, నవహారతులు స్వామి వారికి ఇచ్చారు. కల్యాణ మహోత్సవంలో గుత్తావారిపాలేనికి చెందిన చాట్రగడ్డ శివ శంకరరావు దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను ఆమంచి సృజన్ కుమార్ జరిపారు. కార్యక్రమాన్ని దేవాలయ కార్యనిర్వాహణాధికారి మేకా సాంబశివరావు, చైర్మన్ జంపని అంజయ్య పర్యవేక్షించారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన

- బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి
- బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

కర్లపాలెం(పిట్టలవానిపాలెం): ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలనను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. కర్లపాలెం మండలం పెదగొల్లపాలెంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు అధ్యక్షత వహించారు. గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా, అనంతరం సచివాలయంలో లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

పిట్టలవానిపాలెం: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేకూరాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండల సంగుపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సదస్సుకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి పాలకులను ఎన్నుకోవడానికి కుల, మత ప్రమేయం ఉండరాదన్నారు. ఏ గ్రామానికి ఎం కావాలో అవగాహన సీఎం వైఎస్ జగన్‌కు ఉందన్నారు. మంచి చేసేవారికి అభిమానాన్ని చూపాలన్నారు. తొలుత గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం వద్ద నవరత్నాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎనికేపల్లి శివకుమారి, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి, ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, చేబ్రోలు వీరయ్య, బడుగు ప్రకాశరావు, పార్టీ నాయకులు కూసంపూడి దేవేంద్రరాజు, ఎనుముల కోటేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచి గిద్యోను, ఎంపీటీసీ సభ్యులు చెన్నుబోయిన గంగయ్య, పాణ్యం శ్రీనివాసరావు, అశోక్ పాల్గొన్నారు.

అందరికి సంక్షేమం ఘనత వైఎస్ జగన్‌దే..

ఐలవరం(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం ఐలవరం-1 సచివాలయం పరిధిలో గ్రామ సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో నవరత్నాల లబ్ధిదారుల డిజిటల్ డిస్‌ప్లే బోర్డు ప్రారంభించారు. ఈ సచివాలయం పరిధిలో నవరత్నాల్లో భాగంగా డీబీటీ రూపేణా రూ.22.28 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు ఈఓపీఆర్డీ, నోడల్ ఆఫీసర్ టి.ఉషారాణి, తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరుపీధుల ఉదయభాస్కరి, ఉప సర్పంచి కర్రా జయశ్రీ, వైఎస్సార్ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి ఎండీ జక్రయ్య, మాజీ ఎంపీపీ మాచర్ల హేమసుందరరావు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కొల్లూరు: ప్రజా సంక్షేమం కోసం సీఎం జగనన్న నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ అన్నారు. బుధవారం కొల్లూరు సచివాలయం-3 పరిధిలోని ఎస్సీ ఏరియాలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌లను అందజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిల సుబ్బారావు, నాయకులు ఘంట శివరంగారావు, కూచిపూడి మోషే, ఆళ్లమూడి మధు, పోతురాజు, శేఖర్, కళ్యాణం ప్రసాద్ పాల్గొన్నారు.

పోతార్లంకలో..

కొల్లూరు: ప్రజా శ్రేయస్సే పరమావధిగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని పోతార్లంక సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి తెలిపే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు పరిశా నిర్మల, గుర్రం నాగమణి, ఈఓపీఆర్‌డీ రవిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు, నాయులు గుర్రం వీరరాఘవయ్య, పరిశ రంగారావు, దంతాల వీరరాఘవయ్య పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం..

ఇంటూరు(వేమూరు): ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని అమృతలూరు ఎంపీపీ రాపర్ల నరేంద్ర అన్నారు. మండలంలోని ఇంటూరు గ్రామం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వ అందించిన లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జీవమణి, మోషే, ఎంపీటీసీ సభ్యుడు తమ్మా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పోతుమర్రులో..

పోతుమర్రు(వేమూరు): సంక్షేమ పథకాలు అమలు ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని పార్టీ మండల అధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు పేర్కొన్నారు. గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ యల్లమాటి మోహన్, గ్రామ సర్పంచి కూచిపూడి మైనా, దాది సుబ్బారావు, ఈపూరు బోయోజి, తెనాలి జక్రయ్య, ఈపూరు బాబూరావు, ఈపూరు కుసుమ, చందోలు బాబూరావు, కూచిపూడి బెన్ను, అబ్బనగూడవల్లి గ్రామ సర్పంచి రాంబాబు పాల్గొన్నారు.



ఐలవరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రజా ప్రతినిధులు



వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోన, పార్టీ నాయకులు



కొల్లూరు ఎస్సీ కాలనీలో బుక్‌లెట్‌లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



ఇంటూరు గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న ఎంపీపీ నరేంద్ర



పోతుమర్రులో సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రాష్ట్ర దశ, దిశ మార్చిన ఘనత జగనన్నదే

రేపల్లె రూరల్: అభివృద్ధితో రాష్ట్ర దశ, దిశ మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని పట్టణంలోని 12, 13వార్డుల సచివాలయాల పరిధిలో బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వార్డులో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల బ్రోచర్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కమిషనర్ విజయసారథి, కౌన్సిలర్ మీసాల మణిశ్రీ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

కొల్లూరు: గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి విజ్ఞానాన్ని పంచిపెట్టే భాండాగారాలు వంటివని వేమూరు మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ ఉప్పు శిరీష అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం కొల్లూరు, అనంతవరం శాఖా గ్రంథాలయాలలో పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కొల్లూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో భాగంగా సబ్ జూనియర్స్‌కు గ్రంథాలయాల ఉపయోగాలు, జూనియర్స్‌కు దీపావళి పండుగ విశిష్టత, సీనియర్స్‌కు చంద్రయాన్-3 అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు వై.రాంబాబు, జి.కనకదుర్గ పాల్గొన్నారు.

వలివేరులో..

చుండూరు(భట్టిప్రోలు): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని చుండూరు మండలం వలివేరు శాఖ గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ రకాల పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచారు. గ్రంథాలయాధికారి ఎ.శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనాన్ని అలవరుచుకుంటే ఉత్తమ మార్గంలో, ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా కథలు, పురాణాలు, చరిత్రలు, ఇంగ్లిష్ గ్రామర్, జనరల్ నాలెడ్జి పుస్తకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీఏ లలిత కుమారి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

భట్టిప్రోలు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని స్థానిక మాటూరు రామారావు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు నీతి కథలు రాయటంపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఇంగ్లిష్ గ్రామర్, కథలు, పురాణాలు, జాతీయ నాయకులు జీవిత చరిత్రలు, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, నవలలు, తదితర పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచారు. పుస్తక ప్రదర్శనను ఎంపీపీఎస్ (ఉర్దూ) హెచ్‌ఎం ఎండీ ఖలీలుల్లా, ఎంపీపీఎస్ (ఎంజీఎస్)హెచ్‌ఎం మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు. పుస్తక పఠనం ప్రాముఖ్యతను గూర్చి వారు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

యడ్లపల్లిలో..

చుండూరు(భట్టిప్రోలు): చుండూరు మండలం యడ్లపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన పుస్తక ప్రదర్శనను వీఆర్వో బి.బాలశౌరి ప్రారంభించారు. గ్రంథాలయ శాఖాధికారిణి బి.గిరిజా సుందరి పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

కర్లపాలెం(పిట్టలవానిపాలెం): పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమణమ్మ, ఉపాధ్యాయులు విజయసారథి, సుబ్బారెడ్డి, గ్రామస్తులు బీవీ నారాయణ, రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

నగరంలో..

నగరం: జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదపడతాయని మంత్రిపాలెం ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి బహ్మేంద్ర అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు.



కొల్లూరు గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ శిరీష



వలివేరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు



భట్టిప్రోలులో గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న దృశ్యం

మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్

చెరుకుపల్లి: మండల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా పని చేయాలని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించాలని అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉండకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా దరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు అందించి వారికి పని కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పైనం రంగారెడ్డి, కొత్తపల్లి సుమలత, కో-ఆప్షన్ సభ్యుడు ఫారూక్, డీఎల్‌పీఓ తాతా శివ శంకరరావు, తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.నాగలక్ష్మి, ఎంఈఓలు పులి లాజర్, టి. నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రత్నప్రసాద్

వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

రేపల్లె: వ్యాధులపై విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎస్.సారంగపాణి అన్నారు. కుష్ఠు వ్యాధిపై పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్పర్శజ్ఞానం లేకుండా రాగిరంగు మచ్చలు, వేళ్ల తిమ్మిర్లు, కనురెప్పలు మూతపడక పోవటం, మచ్చలపై వెంట్రుకలు రాలిపోవటం, చెమటలు పట్టకపోవటం వంటివి కుష్ఠువ్యాధి లక్షణాలు అన్నారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే అధైర్యపడక వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స పొంది వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈవీ ఆర్ గిరికుమార్, ఉపాధ్యాయురాలు సుమతి, మలేరియా సూపర్‌వైజర్ ఎం.ఎల్లయ్య, టీబీ సూపర్‌వైజర్ జి.చక్రధర్, ఏఎన్‌ఎం షాలమ పాల్గొన్నారు.



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సారంగపాణి

ఓటు హక్కుపై అవగాహన అవసరం

ఆర్డీఓ హీలాషారోన్

నగరం: ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రేపల్లె ఆర్డీఓ హీలా షారోన్ చెప్పారు. స్థానిక ఎస్వీఆర్‌ఎం కళాశాలలో బుధవారం ఓటు ప్రాముఖ్యత, వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకుని మంచి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. తహసీల్దార్ ఎం.ప్రమీల మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో, పోలింగ్‌బూత్‌లలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, డీటీ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ హీలా షారోన్

సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళి

తెనాలి: సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతిని బుధవారం తెనాలిలో అభిమానులు జరుపుకున్నారు. స్థానిక చినరావూరులోని సత్యనారాయణ మున్సిపల్ పార్కు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై కృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెనాలి నుంచి సినీరంగానికి వెళ్లి హీరోగా దర్శకుడిగా, సినీ నిర్మాతగా, పద్మాలయ స్టూడియోస్ అధినేతగా ఎదిగిన వైనాన్ని గుర్తుచేసుకున్నారు. కృష్ణ సినీజీవితంలోని మైలురాళ్లను స్మరించుకున్నారు. సాహసానికి మరోపేరుగా కీర్తించారు. కృష్ణ ఫాన్స్ మైక్ మురళీకృష్ణ, పరిశ వెంకటేశ్వరరావు, తాడిబోయిన కృష్ణ, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు పల్నాటి నాగరాజు, నాయుడు శ్రీను, కాళిదాసు సత్యం, సాయి (పంతులుగారు), షేక్ కరీమ్, కంచర్లపాలెం రాజు పాల్గొన్నారు.



సద్గుణాలతోనే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు

తెనాలి: మనిషిగా పుట్టినందుకు జన్మతః వచ్చిన కొన్ని రుణాలను తీర్చుకోవటం బాధ్యత అని కేంద్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ కేవీ చౌదరి అన్నారు. తల్లిదండ్రులు, గురువులు, సమాజం నుంచి మనం పొందినవన్నీ రుణాలుగా చెప్పారు. వీటిపై మన బాధ్యతను నెరవేర్చటమే పౌరులుగా మన విధి అన్నారు. తెనాలికి చెందిన పావులూరి ట్రస్ట్ 16వ వార్షికోత్సవాన్ని బుధవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ ఆవరణలోని ఏవీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ థియేటర్‌లో ఘనంగా నిర్వహించారు. వివేక డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షత వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదర్శ దంపతుల పురస్కారాన్ని కేవీచౌదరి- పున్నమ్మ దంపతులకు ప్రదానం చేశారు. అవార్డు గ్రహీత కేవీ చౌదరి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేటి కాలంలో వృద్ధుల సంరక్షణను ప్రభుత్వమే చూసుకోవటం మంచిదని కొందరు చెబుతున్నట్లు తెలిపారు. పుణ్యభూమి భారతదేశంలో ఇంతటి దౌర్భాగ్య స్థితి వచ్చిందనుకుంటే ప్రభుత్వం బాధ్యత తీసుకోవాల్సిందేనని అన్నారు. పురస్కార ప్రదాత జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఏరంగంలో ఎక్కడ స్థిరపడినా తల్లిదండ్రులను ప్రేమాభిమానాలతో చూసుకోవాలని సూచించారు. సభలో 'తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు' అనే అంశంపై విశ్రాంత ప్రిన్సిపాల్, రచయిత్రి వెలువలోలు నాగరాజ్యలక్ష్మీదేవి ధార్మికోపన్యాసం చేశారు. రామినేని ట్రస్ట్ వ్యవస్థాపకుడు ధర్మ ప్రచారక్ మాట్లాడుతూ, పావులూరి ట్రస్ట్ మన సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమాలను చేపట్టటం అభినందనీయమన్నారు. శారద సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ డి.శారదకు ఆత్మీయ పురస్కారం అందజేశారు. పావులూరి శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ బొల్లేపల్లి సత్యనారాయణ ఆశీస్సులు అందజేశారు. పావులూరి ట్రస్ట్ వ్యవస్థాపకుడు పావులూరి భానుమూర్తి పర్యవేక్షించారు.



కేవీ చౌదరి, పున్నమ్మ దంపతులకు పురస్కారం ప్రదానం చేస్తున్న దృశ్యం

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో కనికరయుత కార్యముల పండగ



వేమూరు: దేవుని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. వేమూరు మండల కేంద్రంలోని కనికరయుత కార్యముల పండగ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్ర లూథరన్ సంఘం సెక్రటరీ చిన్న కిషోర్, దున్నా మేరీసు బాబు, బిషప్ కె.పరదేశిబాబు, ఈస్ట్ సినడ్ ప్రెసిడెంట్ కె.రత్న మోహన్ పాల్గొన్నారు.

వేమూరు: కనికరయుత కార్యముల పండగ ద్వారా కుష్టు రోగులకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతందని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కై తేపల్లి షాలేం రాజు అన్నారు. వేమూరు మండల కేంద్రంలో కనికరయుత సభలు రెండు రోజు కొనసాగాయిరు. పాస్టర్లు ఆయన సన్మానం చేశారు.

పూరిల్లు దగ్ధం



కొల్లూరు: అగ్ని ప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధమైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కొల్లూరు లాక్‌సెంటర్ సత్రం ప్రాంతంలో లక్ష్మికి చెందిన గృహంలో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. గృహంలో ఎవ్వరూ లేకపోవడంతో మంటలు ఇల్లు మొత్తం వ్యాపించే వరకు ఎవ్వరూ గమనించకపోవడంతో గృహం పూర్తిగా దగ్ధమైంది. ఇంటి నుంచి వస్తున్న మంటలను గమనించిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ప్రమాదం కారణంగా గృహంలోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. బాధిత కుటుంబం నిరాశ్రయులుగా మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించి ఉండవచ్చునని బాధితులు వాపోతున్నారు.

పెదపులివర్రులో ఘనంగా అయ్యప్ప పడి పూజ

పెదపులివర్రు(భట్టిప్రోలు): శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. వరికూటివారిపాలెంకు చెందిన యడ్ల నాగమల్లేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

నేడు ఐలవరం-2లో పల్లెకు పోదాం కార్యక్రమం

భట్టిప్రోలు: మండలం ఐలవరం-2 సచివాలయంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరావు బుధవారం తెలిపారు. అలాగే జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం కూడా జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, ఎంపీటీసీ సభ్యులు మురుగుడు శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు.

26న గుంటూరులో రజక ఆత్మ గౌరవ మహా సభ



భట్టిప్రోలు: రజక ఆత్మ గౌరవ మహా సభ ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు ఐక్య వేదిక నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పి.రాజేష్ తెలిపారు. మండలం వెల్లటూరులో మహా సభకు సంబంధించిన గోడ పత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న చిట్యాల ఐలమ్మ ప్రాంగణంలో మహా సభను రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. రజక సంఘ నాయకులు పాతపాటి అంజిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ నాయకులు పెదలంక సుబ్బారావు, కొండేటి అంకమరావు, మునిపల్లి వెంకటేశ్వరరావు, గోల్కొండ శ్రీనివాసరావు, ధూళిపూడి సాంబశివరావు, పగడాల శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా కార్తికమాస పూజలు

భట్టిప్రోలు: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని పెదపులివర్రులో కొలువైన రాజరాజ నరేంద్రస్వామికి బుధవారం ప్రాతఃకాలంలో అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఏకాదశ రుద్రాభిషేకం, నవహారతులు స్వామి వారికి ఇచ్చారు. కల్యాణ మహోత్సవంలో గుత్తావారిపాలేనికి చెందిన చాట్రగడ్డ శివ శంకరరావు దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను ఆమంచి సృజన్ కుమార్ జరిపారు. కార్యక్రమాన్ని దేవాలయ కార్యనిర్వాహణాధికారి మేకా సాంబశివరావు, చైర్మన్ జంపని అంజయ్య పర్యవేక్షించారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన

- బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి
- బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం(పిట్టలవానిపాలెం): ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలనను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. కర్లపాలెం మండలం పెదగొల్లపాలెంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు అధ్యక్షత వహించారు. గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా, అనంతరం సచివాలయంలో లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

పిట్టలవానిపాలెం: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేకూరాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండల సంగుపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సదస్సుకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి పాలకులను ఎన్నుకోవడానికి కుల, మత ప్రమేయం ఉండరాదన్నారు. ఏ గ్రామానికి ఎం కావాలో అవగాహన సీఎం వైఎస్ జగన్‌కు ఉందన్నారు. మంచి చేసేవారికి అభిమానాన్ని చూపాలన్నారు. తొలుత గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం వద్ద నవరత్నాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎనికేపల్లి శివకుమారి, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి, ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, చేబ్రోలు వీరయ్య, బడుగు ప్రకాశరావు, పార్టీ నాయకులు కూసంపూడి దేవేంద్రరాజు, ఎనుముల కోటేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచి గిద్యోను, ఎంపీటీసీ సభ్యులు చెన్నుబోయిన గంగయ్య, పాణ్యం శ్రీనివాసరావు, అశోక్ పాల్గొన్నారు.

అందరికి సంక్షేమం ఘనత వైఎస్ జగన్‌దే..

ఐలవరం(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం ఐలవరం-1 సచివాలయం పరిధిలో గ్రామ సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో నవరత్నాల లబ్ధిదారుల డిజిటల్ డిస్‌ప్లే బోర్డు ప్రారంభించారు. ఈ సచివాలయం పరిధిలో నవరత్నాల్లో భాగంగా డీబీటీ రూపేణా రూ.22.28 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు ఈఓపీఆర్డీ, నోడల్ ఆఫీసర్ టి.ఊహారాణి, తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఉప సర్పంచి కర్రా జయశ్రీ, వైఎస్సార్ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి ఎండీ జక్రయ్య, మాజీ ఎంపీపీ మాచర్ల హేమసుందరరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కొల్లూరు: ప్రజా సంక్షేమం కోసం సీఎం జగనన్న నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ అన్నారు.

బుధవారం కొల్లూరు సచివాలయం-3 పరిధిలోని ఎస్సీ ఏరియాలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌లను అందజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిల సుబ్బారావు, నాయకులు ఘంట శివరంగారావు, కూచిపూడి మోషే, ఆళ్లమూడి మధు, పోతురాజు, శేఖర్, కళ్యాణం ప్రసాద్ పాల్గొన్నారు.

పోతార్లంకలో..

కొల్లూరు: ప్రజా శ్రేయస్సే పరమావధిగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని పోతార్లంక సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి తెలిపే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు పరిశా నిర్మల, గుర్రం నాగమణి, ఈఓపీఆర్డీ రవిబాబు, జేసీఎస్ మండల కన్వినర్ అయిల సుబ్బారావు, నాయులు గుర్రం వీరరాఘవయ్య, పరిశ రంగారావు, దంతాల వీరరాఘవయ్య పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం..

ఇంటూరు(వేమూరు): ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని అమృతలూరు ఎంపీపీ రాపర్ల నరేంద్ర అన్నారు. మండలంలోని ఇంటూరు గ్రామం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వ అందించిన లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జీవమణి, మోషే, ఎంపీటీసీ సభ్యుడు తమ్మా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పోతుమర్రులో..

పోతుమర్రు(వేమూరు): సంక్షేమ పథకాలు అమలు ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని పార్టీ మండల అధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు పేర్కొన్నారు. గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ యల్లమాటి మోహన్, గ్రామ సర్పంచి కూచిపూడి మైనా, దాది సుబ్బారావు, ఈపూరు బోయోజి, తెనాలి జక్రయ్య, ఈపూరు బాబూరావు, ఈపూరు కుసుమ, చందోలు బాబూరావు, కూచిపూడి బెన్ను, అబ్బనగూడవల్లి గ్రామ సర్పంచి రాంబాబు పాల్గొన్నారు.



ఐలవరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రజా ప్రతినిధులు



వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోన, పార్టీ నాయకులు



కొల్లూరు ఎస్సీ కాలనీలో బుక్‌లెట్‌లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



ఇంటూరు గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న ఎంపీపీ నరేంద్ర



పోతుమర్రులో సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రాష్ట్ర దశ, దిశ మార్చిన ఘనత జగనన్నదే



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ

రేపల్లె రూరల్: అభివృద్ధితో రాష్ట్ర దశ, దిశ మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని పట్టణంలోని 12, 13వార్డుల సచివాలయాల పరిధిలో బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వార్డులో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల బ్రోచర్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కమిషనర్ విజయసారథి, కౌన్సిలర్ మీసాల మణిశ్రీ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

కొల్లూరు: గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి విజ్ఞానాన్ని పంచిపెట్టే భాండాగారాలు వంటివని వేమూరు మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ ఉప్పు శిరీష అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం కొల్లూరు, అనంతవరం శాఖా గ్రంథాలయాలలో పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కొల్లూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో భాగంగా సబ్ జూనియర్స్‌కు గ్రంథాలయాల ఉపయోగాలు, జూనియర్స్‌కు దీపావళి పండుగ విశిష్టత, సీనియర్స్‌కు చంద్రయాన్-3 అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు వై.రాంబాబు, జి.కనకదుర్గ పాల్గొన్నారు.

వలివేరులో..

చుండూరు(భట్టిప్రోలు): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని చుండూరు మండలం వలివేరు శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ రకాల పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచారు. గ్రంథాలయాధికారి ఎ.శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనాన్ని అలవరుచుకుంటే ఉత్తమ మార్గంలో, ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా కథలు, పురాణాలు, చరిత్రలు, ఇంగ్లిష్ గ్రామర్, జనరల్ నాలెడ్జి పుస్తకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీపీ లలిత కుమారి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

భట్టిప్రోలు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని స్థానిక మాటూరు రామారావు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు నీతి కథలు రాయటంపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఇంగ్లిష్ గ్రామర్, కథలు, పురాణాలు, జాతీయ నాయకులు జీవిత చరిత్రలు, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, నవలలు, తదితర పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచారు. పుస్తక ప్రదర్శనను ఎంపీపీఎస్ (ఉర్దూ) హెచ్‌ఎం ఎండీ ఖలీలుల్లా, ఎంపీపీఎస్ (ఎంజీఎస్)హెచ్‌ఎం మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు. పుస్తక పఠనం ప్రాముఖ్యతను గూర్చి వారు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

యడ్లపల్లిలో..

చుండూరు(భట్టిప్రోలు): చుండూరు మండలం యడ్లపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన పుస్తక ప్రదర్శనను వీఆర్వో బి.బాలశౌరి ప్రారంభించారు. గ్రంథాలయ శాఖాధికారిణి బి.గిరిజా సుందరి పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

కర్లపాలెం(పిట్టలవానిపాలెం): పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమణమ్మ, ఉపాధ్యాయులు విజయసారథి, సుబ్బారెడ్డి, గ్రామస్తులు బీవీ నారాయణ, రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

నగరంలో..

నగరం: జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదపడతాయని మంత్రిపాలెం ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి బహ్మేంద్ర అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు.



కొల్లూరు గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ శిరీష



వలివేరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు



భట్టిప్రోలులో గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న దృశ్యం

మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్



మాట్లాడుతున్న ఎంపీపీ రత్నప్రసాద్

చెరుకుపల్లి: మండల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా పని చేయాలని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించాలని అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉండకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు అందించి వారికి పని కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పైనం రంగారెడ్డి, కొత్తపల్లి సుమలత, కో-ఆప్షన్ సభ్యుడు ఫారూక్, డీఎల్‌పీఓ తాతా శివ శంకరరావు, తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.నాగలక్ష్మి, ఎంఈఓలు పులి లాజర్, టి. నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సారంగపాణి

రేపల్లె: వ్యాధులపై విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎస్.సారంగపాణి అన్నారు. కుష్టు వ్యాధిపై పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్పర్శజ్ఞానం లేకుండా రాగిరంగు మచ్చలు, వేళ్ల తిమ్మిర్లు, కనురెప్పలు మూతపడక పోవటం, మచ్చలపై వెంట్రుకలు రాలిపోవటం, చెమటలు పట్టకపోవటం వంటివి కుష్టువ్యాధి లక్షణాలు అన్నారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే అధైర్యపడక వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స పొంది వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈవీఆర్ గిరికుమార్, ఉపాధ్యాయురాలు సుమతి, మలేరియా సూపర్‌వైజర్ ఎం.ఎల్లయ్య, టీబీ సూపర్‌వైజర్ జి.చక్రధర్, ఏఎన్‌ఎం షాలమ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన అవసరం

ఆర్డీఓ హీలాషారోన్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ హీలా షారోన్

నగరం: ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రేపల్లె ఆర్డీఓ హీలా షారోన్ చెప్పారు. స్థానిక ఎస్వీఆర్‌ఎం కళాశాలలో బుధవారం ఓటు ప్రాముఖ్యత, వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకుని మంచి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. తహసీల్దార్ ఎం.ప్రమీల మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో, పోలింగ్‌బూత్‌లలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, డీటీ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళి



తెనాలి: సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతిని బుధవారం తెనాలిలో అభిమానులు జరుపుకున్నారు. స్థానిక చినరావూరులోని సత్యనారాయణ మున్సిపల్ పార్కు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై కృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెనాలి నుంచి సినీరంగానికి వెళ్లి హీరోగా దర్శకుడిగా, సినీ నిర్మాతగా, పద్మాలయ స్టూడియోస్ అధినేతగా ఎదిగిన వైనాన్ని గుర్తుచేసుకున్నారు. కృష్ణ సినీజీవితంలోని మైలురాళ్లను స్మరించుకున్నారు. సాహసానికి మరోపేరుగా కీర్తించారు. కృష్ణ ఫాన్స్ మైక్ మురళీకృష్ణ, పరిశ వెంకటేశ్వరరావు, తాడిబోయిన కృష్ణ, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు పల్నాటి నాగరాజు, నాయుడు శ్రీను, కాళిదాసు సత్యం, సాయి (పంతులుగారు), షేక్ కరీమ్, కంచర్లపాలెం రాజు పాల్గొన్నారు.

సద్గుణాలతోనే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు



కేవీ చౌదరి, పున్నమ్మ దంపతులకు పురస్కారం ప్రదానం చేస్తున్న దృశ్యం

తెనాలి: మనిషిగా పుట్టినందుకు జన్మతః వచ్చిన కొన్ని రుణాలను తీర్చుకోవటం బాధ్యత అని కేంద్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ కేవీ చౌదరి అన్నారు. తల్లిదండ్రులు, గురువులు, సమాజం నుంచి మనం పొందినవన్నీ రుణాలుగా చెప్పారు. వీటిపై మన బాధ్యతను నెరవేర్చటమే పౌరులుగా మన విధి అన్నారు. తెనాలికి చెందిన పావులూరి ట్రస్ట్ 16వ వార్షికోత్సవాన్ని బుధవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ ఆవరణలోని ఏవీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ థియేటర్‌లో ఘనంగా నిర్వహించారు. వివేక డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షత వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదర్శ దంపతుల పురస్కారాన్ని కేవీచౌదరి- పున్నమ్మ దంపతులకు ప్రదానం చేశారు. అవార్డు గ్రహీత కేవీ చౌదరి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేటి కాలంలో వృద్ధుల సంరక్షణను ప్రభుత్వమే చూసుకోవటం మంచిదని కొందరు చెబుతున్నట్లు తెలిపారు. పుణ్యభూమి భారతదేశంలో ఇంతటి దౌర్భాగ్య స్థితి వచ్చిందనుకుంటే ప్రభుత్వం బాధ్యత తీసుకోవాల్సిందేనని అన్నారు. పురస్కార ప్రదాత జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఏరంగంలో ఎక్కడ స్థిరపడినా తల్లిదండ్రులను ప్రేమాభిమానాలతో చూసుకోవాలని సూచించారు. సభలో 'తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు' అనే అంశంపై విశ్రాంత ప్రిన్సిపాల్, రచయిత్రి వెలువలోలు నాగరాజ్యలక్ష్మీదేవి ధార్మికోపన్యాసం చేశారు. రామినేని ట్రస్ట్ వ్యవస్థాపకుడు ధర్మ ప్రచారక్ మాట్లాడుతూ, పావులూరి ట్రస్ట్ మన సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమాలను చేపట్టటం అభినందనీయమన్నారు. శారద సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ డి.శారదకు ఆత్మీయ పురస్కారం అందజేశారు. పావులూరి శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ బొల్లేపల్లి సత్యనారాయణ ఆశీస్సులు అందజేశారు. పావులూరి ట్రస్ట్ వ్యవస్థాపకుడు పావులూరి భానుమూర్తి పర్యవేక్షించారు.